పంచాయతీ ఆదాయ వనరుల పెంపుపై శిక్షణ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరులను పెంచెందుకు సంబంధించి సాంకేతిక వ్యూహాలు, స్వామిత్వ అంశాలపై మండల స్థాయిలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎంపీడీవో ఏవీ రంగనాయకులు, డిప్యూటీ ఎంపీడీవో జిలాని బాషా, మండల జేఎస్ డబ్ల్యూఎస్ అధికారి రవి బాబు, అన్ని గ్రామ పంచాయతీల పీడీఓ లు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ప్రజలకు సురక్షిత నీరు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షితమైన నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని కెల్లంపల్లి ఎస్సీ కాలనీలో గల జల రక్షా మాసం కార్యక్రమంలో భాగంగా శనివారం రక్షిత మంచినీటి ట్యాంకును శుభ్రం చేయించారు. అక్కడక్కడ మరమ్మతు లకు గురైన పైపు లైన్లను శుభ్రం చేయించారు. నీటి ట్యాంకుల వద్ద పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ చల్లించారు. అనంతరం సచివాలయం వద్ద పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని వడపోసి కాచి చల్లార్చిన నీటిని తాగాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి శ్రీదేవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఏ హనుమాన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముండ్లమూరు, మారెళ్ళ పి హెచ్ సి వైద్యాధికారులు ఎం జాస్మిన్, బి మధు శంకర్, జే వెంకటేశ్వర రెడ్డి, సిహెచ్ ప్రవీణ్ కుమార్‌లు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ముండ్లమూరు, మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద శనివారం ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులతో ఆశాలతో బస్టాండ్లలో మానవహారం ఏర్పడి, గ్రామంలోని వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులందరికీ విధిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. ముళ్ళమూరు పీహెచ్ సి పరిధిలో3101 మంది చిన్నారులను గుర్తించామని, మారెళ్ళ పీహెచ్సీ పరిధిలో3700 మంది చిన్నారులను గుర్తించామని వారు తెలిపారు. ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు అప్పుడే పుట్టిన శిశువునుండి ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. ఎస్ ఐ కే కమలాకర్ మాట్లాడుతూ పంచాయతీ అధికారులు, పారిశుద్ధ సిబ్బంది పోలియో కేంద్రా ల పరిసరాలను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లాలని అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. వైద్య సిబ్బంది కే ఏ రాజు, డి వెంకటరావు, పి సుబ్బారావు, కే యుగంధర్, ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

విశాలాంధ్ర-కొండేపి : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తహసీల్దార్ శీలం శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను తహసీల్దార్ శ్రీనివాసరావుతో పాటు ఎంపీడీవో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముస్తాబు కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు విద్యార్థితో మాట్లాడారు. విద్యార్థులు శుభ్రమైన ఉతికిన బట్టలు వేసుకోవాలని, భోజనం తినే ముందు చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తాసిల్దార్ శ్రీనివాసరావు పదో తరగతి విద్యార్థులకు లెక్కలు, సైన్స్ సబ్జెక్టులను బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఆదాయ వనరులు పెంపొందించాలి

విశాలాంధ్ర -కంభం : గ్రామపంచాయతీలలో సొంత ఆదాయ వనరులు వోఎస్సార్ పెంపొందించాలని ఎంపీడీవో టి.వీరభద్ర చారి తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, వీఆర్వోలకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, విలేజ్ సర్వేయర్లకు,మండల స్థాయిలో స్వామిత్వ పై ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం స్వామిత్వ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వారి ఆస్తులపై యాజమాన్య హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు. రెండో విడత కింద ఎంపిక కాబడిన గ్రామ పంచాయతీల నందు సర్వే ప్రక్రియ పూర్తి చేసి మార్చి నెలాఖరుకు యాజమాన్య హక్కు పత్రాలు సిద్ధం చేయాలని తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ స్వామిత్వ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీమతి విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో(జిఎస్ డబ్ల్యూఎస్) దేవరశెట్టి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మోడల్ స్కూల్‌నకు ఆర్టీసీ సమస్య తీవ్రంగా ఉందని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు 450 మంది వస్తుంటారని ఉదయం ఆర్టీసీ మూడు ట్రిప్పులు సాయంత్రం రెండు ట్రిప్పులు మాత్రమే తిరుగుతుండటంతో విద్యార్థులు ఆటోల ద్వారా అవస్థలు పడుతున్నారని కనిగిరి కి ఆరు కిలోమీటర్ల దూరంలో ఈ మోడల్ స్కూల్ ఉండటంతో అటు తల్లిదండ్రులకు ఇటు విద్యార్థులకు చాలా కష్టతరంగా ఉందని అందుకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి ఉదయం 3 ట్రిప్పులు డిపో నుండి ఒక ట్రిప్పు శంకవరం మీదగా రెండు ట్రిప్పులు చెప్పులు బజారు గార్లపేట రోడ్డు గుండా వెళ్లే విధంగా చొరవ చూపాలని సాయంత్రం వేళల్లో శంఖవరం మీదుగా ఒక ట్రిప్పు రెండు ట్రిప్పులు వెంకటేశ్వర స్వామి గుడి, గార్ల పేట రోడ్డు, చెప్పుల బజార్, డిపోకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ చైర్మన్ ఎన్ .సురేష్ రెడ్డి ఆర్ ఎం సత్యనారాయణ కనిగిరి మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్ శనివారం వారు కనిగిరి డిపోలో ముస్తాబ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్నందున ఈ సమస్యపై అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలో ఒకరోజు అనగా శనివారం కాంప్లెక్స్ ఉన్నప్పుడు మధ్యాహ్నం 12.30 కి పాఠశాల వదులుతున్నందున ఆరోజు మధ్యాహ్నం కూడా బస్సు నడిపేందుకు చర్యలు చేపట్టాలని కోరారు అందుకు వారు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

బొబ్బాయిలో వైరస్ ఉధృతికి నివారణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర -తాళ్లూరు: బొబ్బాయిలో వైరస్ ఉధృతి అధికంగా ఉన్నందున నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యాన వనశాఖాధికారి వై ఎంఎన్ వి ఎస్ గోపిచంద్ కోరారు. మండలంలోని లక్కవరం, నాగంబొట్ల పాలెం లలో ఉద్యాన వన పంటలను , నీటి కుంటలను ఆయన పరిశీలించారు. బొబ్బాయి పంటను పరిశీలించి వైరస్ ఉధృతి వలన లేత ఆకులు పచ్చదనం కోల్పోయి పసుపు రంగుగా మారతాయని , ఆకులు ఈనెలు వంగి ఆకులు ముడుచుకుంటాయని అన్నారు. దీనివలన ఆకుల సైజు తగ్గి సరియైన మోతాదులో ఆహారాన్ని తయారు చేసుకోలేదని చెప్పారు. పూత, పిందే , కాయలపై రింగులు ఏర్పడతాయని చెప్పారు. ఈ తెగులు పెనుబంక పురుగు ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ ఒక లీటరు నీటికి లేదా డై మిథాక్సిన్ 0.4 గ్రాములు లీటరు నీటికి కలిప పిచికారి చెయ్యాలని సూచించారు. నిమ్మ , బత్తాయి లలో సూక్ష్మ ధాతువుల లోపాల నివారణకు ఆగ్రోమిన్ మ్యాక్స్ లేదా ఫార్ములా -4 లను ఐదు గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసకోవాలని తెలిపారు. దర్శి ఉద్యానవన శాఖాధికారి ఎం రవి వెంకన్న బాబు మాట్లాడుతూ ఉద్యానవన శాఖ ద్వారా పలు రాయితీలు రైతులకు అందుబాటులో ఉన్నాయని వినియోగించుకోవాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

కలెక్టర్ రాజాబాబు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముస్తాబు కార్యక్రమంలో అన్నారు. ముందుగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపం నుంచి ఎస్సీ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కాలనీవాసులకు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు, తడి చెత్త పొడి చెత్త ప్రమాదకరమైన చెత్త ఆకుపచ్చ, బులుగు కలర గల డబ్బాల వేరుచేసి పారిశుద్ధ కార్మికులకి ఇవ్వాలని తెలిపారు. మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని ఆహార వేద్దాలైన కూరగాయలు పండ్లు తొక్కలు మాంసం కోడిగుడ్లు పాడైపోయిన ఆహార పదార్థాలు ఒక డబ్బాలో, ప్యాకింగ్ కవర్స్ పాల కవర్లు కూల్ డ్రింక్స్ బాటిల్స్ ఇతర విరిగిన ప్లాస్టిక్ వస్తువులను ఒక డబ్బాలో, వాడిన సిరంజి పాత బ్యాటరీలు వాడిన పెయింటింగ్ , మీ సంహారక మందులు ఒక డబ్బాలో వేసి వాటిని పారిశుధ్య కార్మికులకు అందించాలని తెలిపారు. కొలమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని తెలిపారు, వెలిగొండ నుంచి సంగమేశ్వర ప్రాజెక్టుకు కాలవ ఏర్పాటు చేస్తామని, పొన్నలూరు చెరువుకు కూడా నీళ్లు వచ్చే విధంగా ప్రణాళికలు చేస్తామని అన్నారు, ఇల్లు లేని వారికి స్థలాల కేటాయించి వాటికి ఒక ప్రణాళిక ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలిపారు. ప్రతి మండలంలో పశు రాష్ట్రాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం బీసీ కాలనీ కి 20 లక్షలు రూపాయలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు నీ, అంకమ్మ తల్లి దేవస్థానం ముందు 15 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసి సిసి రోడ్లను ప్రారంభించారు, గంగిరెడ్డి కాలనీకి 20 లక్షల రూపాయలతో, సైడ్ కాలవలు సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, ఏఎంసి చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మండల టిడిపి నాయకులు మండవ ప్రసాద్, పల్లపోతు ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, పల్లపోతు రమేష్ బాబు,, పిల్లి వెంకట్ నారాయణ రెడ్డి, దాసరి కృష్ణారావు,, పల్లపోతు వెంకట్రావు, కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మీ నాయక్, ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ వరలక్ష్మి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు 5జి ఫోన్లు పంపిణీ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంగన్ వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం తరఫున అన్ని సదుపాయాలను కల్పించడమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఎర్రగొండ పాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు తెలిపారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో పంచాయతీ కార్యదర్శి శివకోటేశ్వరావు అధ్యక్షతన సమావేశ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం కల్పించిన సదుపాయాల గురించి మాట్లాడుతూ అంగన్ వాడీల ఉద్యోగ విరమణ తరువాత 1 లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెన్ఫిట్ కల్పిచారని. ఆయాలకు 60వేలు ప్రయోజనం పొందే లాగా గ్రాడ్యూటీ చెల్లించే దానికి ఉత్తర్వులు ఇచ్చారన్నారు. పోషన్ ట్రాకర్ యాప్ లో డైలీ యాక్టివిటీస్ ఆఫ్ అప్డేట్ చేసేందుకు, పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలో 155 ఫోన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కన్వీనర్ షేక్.మాబు సాహెబ్, దోర్నాల సర్పంచి చిత్తూరి హారిక, మాజీ మండల కన్వీనర్ ఎరువ మల్లికార్జున రెడ్డి, బిజెపి మాజీ మండల కన్వీనర్ సూరవరం వీరారెడ్డి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కే. వెంకట మోహన మురళి, టిడిపి నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, వల్లపునేని కాశయ్య, దొడ్డ శేషాద్రి, చంటి, ఈదర మల్లయ్య, షేక్ జిలాని భాష, షేక్ మంజూరు భాష, పప్పత్తి, దేసు నాగేంద్రబాబు, పొందుగుల రామిరెడ్డి, రంగ స్వామి నాయక్, వంటేరు రాఘవ, సుబ్బయ్య, ఎంపీడీవో ప్రసుడా దేవి, సిడిపిఓ ఏ లక్ష్మీబాయి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అంజమ్మ, లక్ష్మీదేవి, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు మెరుగైన సేవలు అందించాలి

విశాలాంధ్ర- వెలిగండ్ల: అంగన్వాడీ కేంద్రాల సేవలను మెరుగైన రీతిలో ప్రజలకు చేరువ చేసేందుకు సెల్‌ఫోన్లను కార్యకర్తలకు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుభ్రత తొగ్యం ఆరోగ్యమే ఆయుషు,మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సెల్ ఫోన్లు పంపిణీ లో ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో పరిశుభ్రత పరమావిడిగా ఉండాలని అందులో భాగంగానే ఆరోగ్యం ఆయుష్ ప్రారంభించడం జరిగిందని పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన ఉండాలని అందుకు ఉపాధ్యాయులు విధిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతులు చెప్పాలని సూచించారు. ఈ క్రమంలో శిశు సంక్షేమ శాఖ కార్యాలయమైన వెలిగండ్ల హెచ్ఎం పాడు సిఎస్పురం మూడు మండలాల అంగనవాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్లు పంపిణీ చేసి కార్యకర్తలు తమ పాఠశాలలో ఉన్న విద్యార్థుల బరువు, ఎత్తు, మీకు అందజేస్తున్న గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తగిన పౌష్టిక ఆహారం అందించే విధంగా ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం అందించి అందులో మెజర్ చేయవలసి ఉంటుందని అన్నారు. పనులు మహిళలు బలహీనంగా రక్తహీనతతో బాధపడు తున్న వారిని గుర్తించి తగిన పౌష్టికాహారాన్ని ఇవ్వాలని సూచించారు అనంతరం మూడు మండలాల కార్యకర్తలకు సెల్ ఫోన్లు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామనమహాలక్ష్మి, జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఎమ్మార్వో ఎన్ వాసు, ఎంపీడీవో ఆర్ గంగాధర్, సిడిపిఓ ఆశా బేగం, ఎంఈఓ దాస్ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ బీరం వెంకటేశ్వర రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి,జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గౌదకట్ల హరి కృష్ణ, రావి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ మినీగా కాశయ్య, కొండు విజయ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు కేసరి రమణారెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బొబ్బ రమణారెడ్డి, మాజీ తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, ఏరువ చెంచి రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, మాజీ సర్పంచ్ సోము చౌదారెడ్డి, వెన్న రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, బొబ్బ భూపాల్ రెడ్డి ఏపీవో శ్రీనివాస్ నాయక్, ఏపీఎం జీవరత్నం, వ్యవసాయ శాఖ అధికారి టి శిల్ప, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దోర్నాలలో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర '

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండల కేంద్రమైన దోర్నాల్లోని ఏబీఎన్ పాలెం నందు స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరు ఎరీక్షన్ బాబు ఏబీఎన్ పాలెం నందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోర్నాల గ్రామపంచాయతీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ దోర్నాల పట్టణంలోని కల్వర్టులను పూర్తిచేయాలని, అలాగే పిచ్చి చెట్లను తొలగించాలని పాలెంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని 20 లక్షల తోటి 18 కాలువ కల్వర్టులను పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం వైచర్లోపల్లి గుంటక రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థంగా అతని భార్య గుంటక సావిత్రి పంచాయతీ కార్మికులకుఎరిక్షన్ బాబు చేతుల బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, దోర్నాల మండల అధ్యక్షులు షేక్. మాబు,, ఎంపీడీవో టీ.యల్. ప్రసూనా దేవి, టిడిపి నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, మల్లయ్య శేషాద్రి, చంటి, డిగ్రీ కళాశాల చైర్మన్ బట్టు రమణారెడ్డి, దేసు నాగేంద్రబాబు, వల్లపునేని కాశయ్య, షేక్ జిలాని భాష, షేక్ మంజూరు భాష, బిజెపి మాజీ మండల కన్వీనర్ సూరవరం వీరారెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కే వెంకట మోహన మురళి, పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు, ఈదుర మల్లయ్య, తంగిరాల అశోక్ రెడ్డి, అధికారులు మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ డ్రైన్సును పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-జరుగుమల్లి : మండల పరిధిలోని తూమాడు గ్రామంలో పియంఏజెవై పథకం ద్వారా నూతనంగా మంజూరై నిర్మిస్తున్న సైడ్ కాలవలను ఎంపీడీవో రమణమూర్తి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు కాలవల నిర్మాణం ప్రజలకు ఉపయోగపడే విధంగా నాణ్యత లోపించకుండా నిర్మించాలన్నారు.ఎలాంటి అవుకతవకలకు పాల్పడకుండా నాణ్యమైన మెటీరియల్ మాత్రమే వాడాలి అని సూచించారు.ఈయన వెంట పంచాయతీరాజ్ ఏ ఈ శేషగిరిరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్,పంచాయతీ కార్యదర్శి మౌనిక,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర -తాళ్లూరు: అప్పుడే పుట్టన బిడ్డ నుండి 5 సంవత్సరాల వరకు పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో బారీ నుండి బిడ్డలను కాపాడుకోవాలని తూర్పు గంగవరం పీహెచ్‌సీ వైధికారి డాక్టర్ మౌనిక అన్నారు. తూర్పుగంగవరంలో పోలియో చుక్కలపై అవగాహన కల్పిస్తూ శనివారం పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వ హించారు. పీహెచ్‌సీ పరధిలో 2741 మందికి పోలియో చుక్కలు వెయ్యాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఆదివారం ఆరు సచివాలయాల పరధిలో ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యక్రమం నిర్వహించబడునని చెప్పారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ



విశాలాంధ్ర-దొనకొండ: ఎరువులను అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవంటూ మార్కాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడిఏ) డి.బాలాజీనాయక్ తెలిపారు. మండలంలోని ఎరువుల దుకాణాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువుల లైసెన్స్, స్టాక్ రిజిష్టర్, జీరో ఫారం మరియు ఎరువుల నిల్వలను పరిశీలించి ధరల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జువారీ ఫార్మ్ హబ్‌లోని సుమారు రూ.7 లక్షల విలువ గల ఎరువుల అమ్మకాలను నిలిపివేసినట్లు తెలిపారు. దుకాణ యజమానులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి వి.బాలక్రిష్ణనాయక్ పాల్గొన్నారు.

శనగ పంట పరిశీలన

విశాలాంధ్ర-జరుగుమల్లి : మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన శనగ పంటను పరిశీలించి సెనగ పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.చీడపీడలు ఆశించకుండా ఎప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ పురుగుమందులు పిచికారి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఉగ్రకి అభినందనలు

విశాలాంధ్ర - హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులుగా నియ మితులైన కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజా సేవకులు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి హను మంతుని పాడు మండల టీడీపీ కార్యదర్శి మురహరి నరసయ్య అభినందనలు తెలిపారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి తోపాటు, రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమై ఉగ్ర తన రాజకీయ చతురతతో పార్టీకి, ప్రకాశం జిల్లాకు, కనిగిరికి మంచి సేవకుడిగా పేరు పొందాలని నరసయ్య ఆకాంక్షించారు.

ఉచిత పశువైద్య శిబిరం

విశాలాంధ్ర-జరుగుమల్లి : మండల పరిధిలోని కె బిట్రగుంట గ్రామంలో పశు వైద్య శిబిరం రాష్ట్ర పశు గణ అభివృద్ధి సంస్థ ,రాష్ట్ర గోకుల్ మిషన్ ఆర్థిక సహకారంతో నిర్వహించారు.ఈ శిబిరంలో మండల పశు వైద్య అధికారి జె.శ్రావణి పశువులకు గర్భకోస వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.పశువులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులు వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యాన్ని వాడడం ద్వారా 90 శాతం ఆడదోడలే పుడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గ్రామ టిడిపి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ బాలికల హాస్టల్‌లో ఎంపీడీవో తనిఖీ

విశాలాంధ్ర-జరుగుమల్లి : మండల కేంద్రమైన జరుగుమల్లిలోని బీసీ బాలికల హాస్టల్ను ఎంపీడీవో రమణమూర్తి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు హాస్టల్లో అందుతున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు తప్పనిసరిగా మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.విద్యార్థులకు అందించే ఆహార విషయంలో వారి హెల్త్ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించారు.

విద్యార్థులకు దుస్తులు అందజేత

విశాలాంధ్ర-జరుగుమల్లి : మండల కేంద్రమైన జరుగుమల్లిలోని భవిత కేంద్రంలో అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు నూతన వస్త్రాలను రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ముప్పూరు విజయలక్ష్మి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగవైకల్యం కలిగి ఉన్న విద్యార్థుల కు సహాయం అందించడం తన అదృష్టంగా భావిస్తానన్నారు.వారి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలబైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-జరుగుమల్లి : మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ ప్రసన్న కాలభైరవ స్వామి ఆలయంలో బహుళ అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.స్వామి వారిని పచ్చిపూలతో విశేషంగా అలంకరించారు.ఈ సందర్భంగా స్వామివారిని భక్తులు భారీగా దర్శించుకున్నారు.ఆలయానికి వచ్చిన భక్తులకు జీ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సర్వేను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-జరుగుమల్లి : ప్రభుత్వం ప్రతిష్టంగా తలపెట్టిన ఇంటింటా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వేగవంతం చేయాలని జిఎస్ డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో పి.సుబ్బారావు సూచించారు.తూమడుగు గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి తప్పనిసరిగా వివరాలు నమోదు చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామాలలో ఎవరైనా లేకపోతే తక్షణమే వారికి సమాచారం అందించాలన్నారు.ఈ సర్వేలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్,డిజిటల్ అసిస్టెంట్ బేబీ శరణ్య,మహిళా పోలీస్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : గ్రామాల అభివృద్ధికి అధికారుల పాటుపడాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శనివారం గ్రామ పంచాయతీల ఆదాయ వనరుల పెంపుపై గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారులు వీఆర్వోలు ఇంజనీరింగ్ డిజిటల్ అసిస్టెంట్ లు గ్రామాల సర్వేయర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ఎంపీడీవో సురేష్ బాబు అధ్యక్షత వహించి ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఆదాయ వనరులను పెంపొందించు కోవాలని ఇంటి పన్నులు వసూలు వేగవంతం చేయాలని. డిప్యూటీ ఎంపీడీవోలు పి రవికుమార్ యు అరుణ కుమారి పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు, వల్లభాయ్ పటేల్‌ల వర్ధంతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: కనిగిరి మునిసిపాలిటీ లోని అమరావతి నందు అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ మహనీ యుల వర్ధంతి సందర్భంగా వారి స్మృతికి ఘన నివాళులర్పించారు. హనుమంతుని పాడు మండలం లోని ముప్పాళ్ళ పాడు సొసైటీ ప్రెసిడెంట్ కుందురు నారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తాతపూడి జోన్స్ కుమార్ (బుజ్జి) తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-కనిగిరి : జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో కంటి వైద్య శిబిరం అమరావతి గ్రౌండ్స్ నందు శనివారంఏర్పాటు చేశారు. ముందుగా గత నెలలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి శంకర కంటి ఆసుపత్రి డాక్టర్ ధృవకంటి పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా కంటి అద్దాలు, చుక్కల మందులు పంపిణీ చేశారు. 98 మంది కంటి పరీక్షలు చేయించుకోగా అందులో 43 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు తెలిపారు. కంటి ఆపరేషన్ కు ఎంపికైన వీరిని ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో శంకర కంటి ఆసుపత్రికి 21.12.25 ఉదయం 10 గంటలకు అమరావతి గ్రౌండ్స్ నుండి గుంటూరు శంకర్ నేత్ర వైద్యశాలకుతరలివెళ్ళనున్నారనీ ఒక ప్రకటనలోతెలిపారు.

టెన్త్ మోడల్ పేపర్లు పంపిణీ

విశాలాంధ్ర-సిఎస్ పురం : పదో తరగతి మోడల్ పేపర్లు విద్యార్థుల పాలిట వరం అని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు. శనివారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో 85 మంది పదవ తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థి బందారు చిన్నతిరుపతయ్య కుమారుడు రవి సౌజన్యంతో ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణి చేశారు. ఈ స్టడీ మెటీరియల్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ పాఠశాల మా కుటుంబానికి ఎంతో మేలు చేసిందని నా కుమారుడు ఈ స్థాయికి రావడానికి కారణం ఈ పాఠశాలే నని దాత బందారు చిన్న తిరుపతయ్య అన్నారు. విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి ఉచితంగా మెటీరియల్ అందించడం జరుగుతుందని యుటిఎఫ్ అధ్యక్షుడు కందెర నాగరాజు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం లక్ష్యంగా యుటిఎఫ్ పనిచేస్తుందని ఆయన అన్నారు. పాఠశాల విద్యార్థులకు మెటీరియల్ అందించడంలో యుటిఎఫ్ మండల శాఖ చేస్తున్న కృషిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిషా బేగం అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎస్. వెంకట్రామయ్య ప్రధాన కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు యుటిఎఫ్ నాయకులు ఐ కొండయ్య పటాన్ నాయబ్ రసూల్ ఏ. లక్ష్మణరావు, షేక్ చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

కొమరోలులో పోలియో నిర్మూలనకు అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కొమరోలు : పోలియో వ్యాధి నిర్మూలన లక్ష్యంగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కొమరోలు లో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలంటూ ప్రజలకు అవగాహన కల్పించారు . పోలియో రహిత సమాజం నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ, నిర్ణీత తేదీల్లో నిర్వహించే పోలియో కార్యక్రమంలో ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా చుక్కలు వేయించాలని సూచించారు. డిసెంబర్ 21న కొమరోలు మండల వ్యాప్తంగా రాజుపాలెం , కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెల్త్ సూపర్వైజర్లు సౌజన్య, ఆవులయ్య, విలేజి హెల్త్ క్లినిక్ ఉద్యోగులు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముందస్తు జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : వైఎస్ఆర్సిపి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వెలిగండ్ల వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం కనిగిరిలోని శంఖవరం నందుగల కమ్యూనియన్ ఆఫ్ కన్వీనెంట్ చర్చిలో జగనన్న జన్మదినాన్ని ముందస్తుగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2029 ఎన్నికలలో మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగనన్న అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో 400 మంది పేదలకు చీరలు దుస్తులు పంపిణీ పంపిణీ చేసి కేకు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు, మరోసారి నువ్వే రావాలి జగనన్న అంటూ నినాదాలు చేశారు. పలువురు వైసీపీ అభిమానులు పాల్గొన్నారు.

భారత ఆహార సంస్థను సందర్శించిన కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-సిఎస్ పురం : కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల, సిఎస్ పురం నందు తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కీటక శాస్త్రానికి సంబంధించిన కోర్సులో భాగంగా ఒంగోలు లోని భారత ఆహార సంస్థను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు గిడ్డంగులలో ఉండే ఆహార ధాన్యాలపై వచ్చే వివిధ రకాల పురుగులు మరియు అవి నష్టపరిచే విధానం వాటి నివారణకు మరియు యాజమాన్యానికి భారత ఆహార సంస్థ అవలంబిస్తున్న కొత్త రకాల రసాయన మరియు రసాయనేతర పద్ధతుల గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆహార ధాన్యాల నాణ్యతను పరీక్షించడం మరియు ఫోర్టిఫైడ్ ఆహారం యొక్క ఉపయోగాలను గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కీటక శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. చైతన్య, ఉద్యాన విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.గౌతమి, భారత ఆహార సంస్థ అధికారులు మరియు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న జన్మదిన వేడుకలు విజయవంతం చేయండి: దద్దాల

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పవిత్ర కళ్యాణ మండపంలో జరుగు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని శనివారం ఒక ప్రకటనలో స్థానిక పార్టీ కార్యాలయం నుండి లినియోజకవర్గం వైఎస్సార్సీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మాజీ సీఎం జగనన్న పుట్టినరోజు సందర్భంగా కనిగిరి పవిత్ర కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు కేక్ కటింగ్, రక్తదానం శిబిరం, పేదలకు తోపుడు బండ్లు, మహిళకు చీరల పంపిణీ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొనవలసిందిగా ఒక ప్రకటనలో కోరారు.

వీబీజీరాంజి బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర -చీమకుర్తి: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పీకు నొక్కుతూ మోడీ ప్రభుత్వం తీస్తున్న వి.బి.జి రాంజి.బిల్లును వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చీమకుర్తి తహసీల్దార్ కార్యాలయం నందు నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన రైతు సంఘం జిల్లా కార్యదర్శి పామిడి వెంకటరావు అధ్యక్షతన ఉపాధి హామీ చట్టాన్ని జాటపితా మహాత్మా గాంధీ పేరు మాజీ పేదల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం మీద భారాల మోపుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన విబిజీరామ్ బిల్లు ను వెనుకో తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పొత్తూరి సురేష్, ఈ.ఓబుల్ రెడ్డి,ఈ.నాగయ్య, టి. శ్రీను,ఎం.ఆంజనేయులు,కే. వెంకటేశ్వర్లు,ఎం.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-సంత నూతలపాడు : పరిసర ప్రాంతాల పరిశుభ్రతను పాటించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో డి సురేష్ బాబు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమం ఎంపీడీవో డి సురేష్ బాబు అధ్యక్షతన ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణను పరిరక్షించాలని పరిసరాల పరిశు భ్రతకు పాట పాడాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుటకు ప్రతిజ్ఞ చేయించారు. ప్రతినెల మూడవ శనివారం వాడ వాడలా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తాం. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దుంపా రమణమ్మ రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఎంఈఓ డి. వెంకా రెడ్డి డిప్యూటీ ఎంపీడీవోలు రవికుమార్ అరుణ కుమారి రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామ్ తేజ్ బీసీ హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు ఎన్ఆర్ఈజీఎస్ ఈసి ఈశ్వరి టెక్నికల్ అసిస్టెంట్లు జిలాని పిచ్చయ్య కళ్యాణ్ చంద్ర మనోహర్ హై స్కూల్ హెచ్ఎం ప్రమోద పావులూరి నారాయణస్వామి చౌదరి పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్ శ్రీనివాసులు గ్రామపంచా యతీ ప్రతినిధులు బాబురావు శిఖామణి మండల మాజీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్ మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు ఎన్ మాధవిలత ఆలయ డైరెక్టర్ కొత్తపల్లి పద్మావతి టిడిపి అధ్యక్షులు బొడ్డపాటి చంద్రశేఖర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి సి హెచ్ ఓ మాధవరావు టిడిపి నాయకులు కె నరసింహారావు డి అనిల్ కుమార్ నెప్పలి కనకయ్య వీఆర్వోలు దాసరి శ్రీనివాసులు కుమార్ జాలయ్య సచివాలయం ఎన్ఆర్ఈజీఎస్ హైస్కూలు అంగన్వాడి వర్కర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీ రైతులకు రాయితీపై పురుగు మందులు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఎస్టీ రైతులకు రాయితీపై పురుగు మందులు పంపిణీ చేస్తున్నట్లు యర్రగొండపాలెం వ్యవసాయ శాఖ అధికారి కె.నీరజ తెలిపారు. శనివారం మండలం లోనీ కాశీ కుంట తండాలో ధర్తీ అభజన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ క్లస్టర్ డెమోన్ స్ట్రేషన్ పథకం కింద కాశీ కుంట తండా గ్రామం లో ఖరీఫ్ 2025 సీజన్ లో ఆముదం పంట సాగు చేసిన 25 మంది ఎస్టీ రైతులకు 90 శాతం రాయితీ పై పురుగు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం లో నూనె గింజల సాగు ప్రోత్సాహం అందించే దిశలో భాగంగా ఎస్టీ రైతులకు పెట్టుబడి ఆసరా గా ఈ పథకం ప్రవేశపెట్టారు. ఈ పథకం లో ఆముదం పండించే రైతులకు పెట్టుబడి సాయంగా 90 శాతం రాయితీ పై పురుగు మందులు పంపిణీ చేయడం జరిగింది. అంతే కాకుండా రైతులు వారి పంట కాలం పూర్తయ్యే వరకు వారికి సాంకేతిక శిక్షణ కూడా ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. కాశీ కుంట తండా సర్పంచ్ మూడవత్ మంత్రు నాయక్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలో స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని ప్రతి బింబించాయి. ఈ కార్యక్రమంలో కనిగిరి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ, మనిషి మానవ విలువలతో జీవిస్తూ మానవ ధర్మాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు చలికాలంలో ఉపయోగపడేలా 600 మందికి రగ్గులు పంపిణీ చేయడం అత్యంత అభినందనీయమైన సేవా కార్యక్రమమని పేర్కొన్నా రు. స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవ స్థాపక అధ్యక్షుడు డి. సుధీర్ బాబు తన తల్లిదండ్రులు డి. మోహన్ రావు, కృపమ్మల జ్ఞాపకార్థంగా గత 15 సంవత్సరాలుగా కనిగిరి మరియు పరిసర ప్రాంతాల్లో నిరుపేదలకు నిరంతర సేవలు అందిస్తుండటం సమాజానికి ఆదర్శమని అన్నారు. రక్తదానం, గర్భిణీ స్త్రీలకు రక్త సహాయం, ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు ప్రతి సోమవారం ఉచిత భోజనం, గిరిజన ప్రాంతాల్లో ఆహార పంపిణీ వంటి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి. సాగర్ మాట్లాడుతూ, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేయడం తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారికి కనువిప్పు కలిగించే విషయమని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాల్లో మూగజీవుల కోసం నీటి వసతులు ఏర్పాటు చేయడం, ప్రమాదాల్లో శాశ్వతంగా దివ్యాంగులైన వారికి వైద్య, ఆర్థిక సహాయం అందించడం నిజంగా గర్వకారణమ న్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎస్సై శ్రీరామ్, స్నేహహస్తం సభ్యులు వెంకట రమణ, బేబీ రాజ్, కిషోర్ బాబు, కాసిం పీరా, అక్బర్ వలి, భాస్కర్, రహంతుల్లా, జాకబ్, గౌస్, వెంకటేశ్వర్లు, మిక్కీ ఇమామ్ హుస్సేన్, లక్ష్మణ ఆచారి, షాహిద్, స్వర్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్య అలవాట్లు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యార్థినిలు ఆరోగ్యం, సౌందర్యం పై అలవాట్లు అలవర్చుకోవాలని మండల ప్రత్యేక అధికారి సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. ముండ్లమూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థినిలకు ముస్తాబు కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు ఆరోగ్య సూత్రాలు పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు శరీర సౌందర్యాన్ని ఏర్పరచుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న కాస్మోటిక్లను ఉపయో గించుకొని పరిశుభ్రంగా తయారై పాఠశాల లోని తరగతులకు రావాలన్నారు. ఎంపీడీవో పి శ్రీదేవి మాట్లాడుతూ ఏమైనా అనారోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డాక్టర్ను సంప్రదించి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎంఈఓ ఎస్కే కాలేషావలి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య అలవాటు నేర్చుకొని తమ కుటుంబ సభ్యులకు కూడా నేర్పించాలని, తద్వారా కుటుంబం అభివృద్ధి పదంలో నడుస్తుందని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నతి స్థితికి రావాలని అభిలసించారు. మండలంలో 68 ప్రభుత్వ పాఠశాలలు, మూడు ప్రైవేటు పాఠశాలలో ముస్తాబు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ ఏ సునీత, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తడి,పొడి చెత్తపై అవగాహన

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలో మెప్మా కార్యాలయం దగ్గర స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ తడి,చెత్త,పొడి చెత్త గురించి ప్రజలకు వివరంగా తెలిపారు. కార్మికులకు ఐడి కార్డులు అందించి పని సమయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అలాగే తడి చెత్త పొడి చెత్త పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, ఎమ్మార్వో డి. బ్రహ్మయ్య , క్లస్టర్ ఇంచార్జ్ కాట్రగడ్డ రమణయ్య,టిడిపి సీనియర్ నాయకులు యడ్లపల్లి రామబ్రహ్మం,జనసేన అధ్యక్షులు తాతినేని రాము,పల్లపు శివప్రసాద్, బిజెపి అధ్యక్షులు శంకర్,గొల్లపూడి సుబ్బారావు, కౌన్సిలర్స్ గొల్లపూడి రమాదేవి కోటేశ్వర రావు,గోరంట్ల అంజలి, రావిపాటి రాంబాబు, కందిమళ్ళ గంగాధర్,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గంగుల శివపార్వతి,మున్సిపల్ అధికారులు కార్మికులు పాల్గొన్నారు.

రెండు చుక్కలతో పిల్లల జీవితంలో మార్పు

విశాలాంధ్ర-టంగుటూరు : రెండు చుక్కలు పిల్లల జీవితాన్ని మారుస్తుందని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం పోలియో గురించి అవగాహన కలిగిస్తూ ఆదివారం మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుట్టిన పిల్లవాడు నుండి ఐదు సంవత్సరాలలోపు వారికి తమ పిల్లల్ని పోలియో సెంట్రల్ తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

నేడే పల్స్ పోలియో

విశాలాంధ్ర-పీసీపల్లి : చిన్నారుల భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు తప్పక వేయించాలని పీసీపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు యషిత మంజుల తెలిపారు పల్స్ పోలియో నిర్మూలన లక్ష్యంగా నేడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వైద్యశాఖ విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులందరికీ ఒక్కరు కూడా మిస్ కాకుండా చుక్కలు వేయించటమే లక్ష్యంగా యంత్రాంగం క్షేత్రస్థాయిలో అప్రమత్తమైంది అన్నారు. పీసీపల్లి మండల వ్యాప్తంగా 3566 మంది చిన్నారులకు ఒక మొబైల్ వాహనం ఐదు రూట్లలో తిరుగుతూ మొత్తం 190 మంది సిబ్బందితో పోలియో చుక్కలు వేయించడం జరుగుతుంది అన్నారు. సిబ్బందికి పోలియో చుక్కలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. పోలియో చుక్కల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు మహా అన్నదానం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : పామూరు మండల కేంద్రమైన పామూరులో వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద మహా అన్నదానం ను కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావులు శనివారం మధ్యాహ్నం ప్రారంభించారు. వేలాదిమంది భక్తులు అన్న ప్రసాదమును స్వీకరించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య, నల్లబోతుల వెంకటేశ్వర్లు, మండ్ల రమణయ్య, మండ్ల మల్లికార్జున, ఓగురూ నరసింహారావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కనులువిందుగా గోవింద స్వాములు నగరోత్సవం

విశాలాంధ్ర -చీమకుర్తి: గోవింద మాల ధరించిన భక్తులతో పాటు ఇసుక వాగు సెంటర్లోని కృష్ణ దేవాలయం నుండి శ్రీ హరిహర క్షేత్రం వరకు కాలి నడకన తరలివెళ్లిన సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్. సాయంత్రం 516 కలశాలతో ఊరేగింపుగా నగరం మొత్తం వెంకటేశ్ స్వామి నగరోత్సవాన్ని కనులు విందుగా గోవింద స్వాములు నిర్వహిస్తున్నట్లు ఆ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందిమల్ల గంగాధర రావు, యడ్లపల్లి రామబ్రహ్మం, గొల్లపూడి సుబ్బారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, సుధాకర్ స్వామి, మాల ధరించినటువంటి స్వాములందరూ వారి వెంట నడిచారు.

పొగాకు రైతులకు అవగాహన

విశాలాంధ్ర-జరుగుమల్లి : 2025-26 పొగాకు పంట వేసేందుకు మండల కేంద్రమైన జరుగుమల్లిలో టంగుటూరు పొగాకు బోర్డు ఆధ్వర్యంలో పొగాకులో ఉత్తమ యాజమాన్యం పద్ధతులు పాటించి నాణ్యమైన పొగాకు పండించేందుకు జరుగుమల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకున్నామని వేలం నిర్వహణ అధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా రైస్ యువర్ ఓన్ ఫ్లూయిల్ పథకం ద్వారా పొగాకు పండించే రైతులకు టేకు,చింత,మద్ది,వేప మొదలగు మొక్కలను ఉచితంగా అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పొగాకు రైతులు క్యూరింగు కొరకు వారి సొంత కలపను వారే స్వయంగా పెంచుకోవాలన్నారు.పర్యావరణాన్ని కాపాడుతూ పచ్చదనని పెంపొందించు కోవాలని బ్యారన్ క్యూరింగ్ కొరకు అడవుల్ని నరక కూడదు అన్నారు.పొగాకు ప్రొడక్షన్ పాలసీ ప్రకారం రైతులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా 10 మొక్కలు పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

బి.వి.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీకి టాటా ఎలక్ట్రానిక్స్ రాక

విశాలాంధ్ర -చీమకుర్తి: బి.వి.ఎస్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలకు టాటా ఎలక్ట్రానిక్ కంపెనీ రాకతో ఇంటర్వ్యూలో బి.వి.ఎస్. ఆర్. కళాశాల చెందిన 50 మంది సెలెక్ట్ అయినట్టుగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.వి.ప్రతాప్ కుమార్ తెలిపారు. ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ మా విద్యార్థుల నైపుణ్యానికి ఈ ఎంపిక ఒక నిదర్శనమని రాబోయే రోజుల్లో మరికొన్ని ప్రముఖ ఎమ్మెల్సీ సాఫ్ట్‌వేర్ సంస్థలు మన కళాశాలలో క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహి స్తున్నాయని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు టాటావంటి ప్రతిష్టాత్మక సంస్థకు ఎంపిక కావడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్ర మంలో వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపక బృందం, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఉగ్ర ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి అటవీ శాఖకు చెందిన సోషల్ పార్క్ లో పిల్లలు ఆడుకునే ప్రాంతాన్ని స్వచ్ఛభారత్. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పురపాలక సంఘ కార్మికులు కూటమి ప్రభుత్వ నాయకులు కలిసి క్లీన్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యం కూడా బాగుంటుందనే ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వాలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు అటవీ శాఖ అధికారి కూటమి నాయకులు కార్మికులు తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

ఆంధ్రుల ఆరాధ్యదైవం అమరజీవి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండలంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాపురం నందు ఆంధ్రుల ఆరాధ్య దైవం అమరజీవి పొట్టి శ్రీరాములు అమూల్య ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఘన నివాళి అర్పించిడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాధాకృష్ణ పొట్టి శ్రీరాములు దేశభక్తిని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వారు చేసిన అమరణ నిరాహార దీక్షను, ప్రాణ త్యాగంను విద్యార్థులకు వివరించి చెప్పారు. సీనియర్ ఉపాధ్యాయిని నాగమణి శ్రీరాములు సంఘ సంస్కరణను, హరిజనోద్ధరణ కొరకు వారు చేసిన కృషిని తెలియ జేశారు. పాఠశా లలో వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వ హించి, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు ఆలపించిన జాతీయ గేయా లు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-పామూరు : ఇంటి శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత కూడా పాటించాలని పామూరు సర్కిల్ ఇనిస్పెక్టర్ మాకినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగముగా స్థానిక కందుకూరు రోడ్డులోని బస్సు షెల్టర్ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ స్వర్ణాంధ్రప్రదేశ్ ధ్యేయంగా పని చేస్తుందని అందుకు తగినట్లుగా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జిలాని భాష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు మండలంలో ఆదివారం 21న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ పృథ్వి, సాయి ప్రశాంతి తెలిపారు. శనివారం కోలాకే బెడ్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో పోలియో నిర్మూలన కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. స్థానిక బొమ్మల సెంటర్ సీఎస్ఓ లవన్న మాట్లాడుతూ గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలని, ఐదు ఏళ్ళలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. రోటరీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిహెచ్ఓ వరలక్ష్మీ, సిడిపిఓ సుభద్ర, తహశీల్దార్ బ్రహ్మయ్య, కూటమి నాయకులు షంషుద్దీన్, కృష్ణ, శ్రీనివాసరావు, గౌస్, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ

విశాలాంధ్ర - నిజాంపట్నం : బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో నిజాంపట్నం మండలం కొత్తపాలెం పంచాయితీ నక్షత్రా నగర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు సాయిచరిష్మా, అక్షయలు విశేష ప్రతిభ కనపరిచారు. వాటర్ కన్సర్వేషన్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో వారు రూపొందించిన వినూత్న ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను గైడ్ టీచర్ సరి వెన్నల సింగ్ శ్రీనివాస్, డీఎస్‌వో సాధిక్, ఎంఈవోలు శోభాచంద్, శేషు, గోపాలం పాఠశాల ప్రిన్సిపల్ రాగిణి, శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

బీచ్‌ల అభివృద్ధి, పరిశుభ్రతకు ప్రత్యేక కార్యాచరణ

కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-వేటపాలెం : రెండు తెలుగు రాష్ట్రాల నుంచి బాపట్ల జిల్లాలోని బీచ్‌లకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. పర్యాటకులను మరింత ఆకర్షించే విధంగా జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న బీచ్‌లను అభివృద్ధి చేసి పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ వినోద్ కుమార్, చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు కొండయ్యతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా బీచ్‌ల అభి వృద్ధిపై ప్రత్యేకంగా చర్చించారని తెలిపారు. బీచ్ లకు అనుసంధానంగా నేషనల్ హైవే రోడ్ల అభివృద్ధికి కూడా ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొంటూ, ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పొట్టి సుబ్బయ్యపాలెం నుంచి నిజాంపట్నం వరకు ఉన్న బీచ్‌లను అభివ ృద్ధి చేయడంతో పాటు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇకపై ప్రతి శుక్రవారం, సోమవారం రోజుల్లో బీచ్‌ల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు."మన బీచ్‌లు -మన కుటుంబం - మన గ్రామాలు" అన్న భావనతో పరిశుభ్రతను పాటించాలని సూచించారు. బీచ్‌లకు సమీప గ్రామాల్లో ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు, మహిళలు-పురుషులకు వేరువేరుగా సామూహిక మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య మాట్లాడుతూ, చీరాల బీచ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, ముఖ్యంగా రామాపురం బీచ్‌కు వారానికి సుమారు 20 వేల మందికి పైగా పర్యాటకులు వస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు విద్యార్థులచే నిర్వహించిన పరిశుభ్రత ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పీఎం సూర్యఘర్, స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర, ఎంఎస్ఎంఈ, ప్రకృతి వ్యవసాయం తదితర శాఖల స్టాల్స్‌ను పరిశీలిం చారు. స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర, నిర్వహణపై జిల్లా కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, సీపీఓ ఏఎస్ రాజు, డీఎం హెచ్‌వో డాక్టర్ విజయమ్మ, డ్వామా పీడీ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

క్రిస్మస్ పండుగ త్యాగానికి ప్రతీక

- ఎస్పీ ఉమామహేశ్వర్
- ఘనంగా జర్నలిస్ట్ సెమీక్రిస్మస్

విశాలాంధ్ర-బాపట్ల : క్రిస్మస్ పండుగ త్యాగానికి ప్రతీక అని క్రీస్తు బోధనలు ఆచరణీయం అని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. బాపట్ల దళిత జర్నలిస్ట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో సెమీక్రిస్మస్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రేమ కరుణ త్యాగం దయ వంటి భోదనలు క్రీస్తు సందేశాల సారాంశం అన్నారు. క్రీస్తు బోధనలు అనుసరించి కులమతాలకు అతీతంగా ఇతరులపై సోదరభావంతో మెలగాలని చెప్పారు. ఏసుక్రీస్తు భోదనలో ప్రేమ శాంతి సేవ అనే బలమైన మానవీయ విలువలకు నిదర్శనంగా బావిస్తున్నట్లు చెప్పారు. క్రిస్మస్ వేడుకలు అన్నీ కుల మతాల మధ్య సోదరభావం పెంపొందించాలని పరస్పర అవగాహన ఐక్యత పెంపొందించాలని శాంతి భద్రత శు:భ సంతోషాలు ఉండాలని కోరుతున్నామన్నారు. మీడియా మిత్రులు సమాజంలో నాల్గొస్థంభంగా మంచి విషయాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అవగాహన పెంచాలని కోరుతున్నామన్నారు. బాపట్ల ఆర్డీవో గోర్లియా, తహశీల్దారు షలీమా, సబ్‌రిజిస్టార్ జాన్‌మోహన్, డాక్టర్ కట్టా తదితరులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కోంద్రు శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన మోపర్తి జాన్ వాక్యోపదేశం చేశారు. అనంతరం క్యాండిల్స్ వెలిగించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ కార్యవర్గం, బాపట్ల జిల్లాలో వివిధ పత్రికల

జర్నలిస్టులు, ఎలక్ట్రా నిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వామిత్వపై శిక్షణ

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయములో గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందితో శనివారం స్వామిత్వ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కత్తి స్వరూపారాణి మాట్లాడుతూ స్వామిత్వ ద్వారా సొంత ఆదాయ వనరులను పెంచుకొనుట గురించి మండల స్థాయిలో పంచాయితీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. పంచాయితీ, సచివా లయ ఉద్యోగులు పాటించవలసిన విధ విధానాలను తెలుసుకొని అందరూ లక్ష్యాలు సాధించేలా పనిచేయాలన్నారు. కార్యక్రమములో డిప్యూటీ ఎంపీడీఓ పి.శ్రీనివాసులరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్సులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లను పెంచుదాం

- విద్యార్థులతో ర్యాలీ మానవహారం

విశాలాంధ్ర - రేపల్లె : ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలు నాటి చెట్లను పెంచాలని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అరవపల్లి రోడ్డు డివైడర్ నందు మొక్కలు నాటించుట, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించుట జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డులో సమిష్టిగా వీధులలో మొక్కలు నాటాలని, చెత్తాచెదారాన్ని డస్ట్ బిన్ హాలో నిల్వ ఉంచి పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. డ్రైనేజీలలో వ్యర్ధ పదార్థాలను వేయరాదని, నిలువ ఉన్న నీటిపై మూత పెట్టాలని దీంతో దోమల నిర్మూలన జరుగుతోందన్నారు. రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, రేపల్లె తహసిల్దార్ ఎం శ్రీనివాస రావు, రేపల్లె పట్టణ సీఐ మల్లికార్జున రావు, డిఈ మధుసూదన్ రావు, అసిస్టెంట్ ఇంజనీర్ జాన్ శామ్యూల్, ఇంచార్జీ పారిశుధ్య శాఖ అధికారి సురేంద్ర కుమార్,పట్టణ టిడిపి అధ్యక్షులు మేక రామకృష్ణ, బిజెపి అధ్యక్షులు ఎం.శివరాంప్రసాద్,బిజెపి నాయకులు పినపాల సత్యసాయి బాబు, ఎం.సురేష్ కుమార్, బిజెపి, జనసేన అధ్యక్షులు, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది,నేతాజీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు భాగస్వామ్యులు కావాలి

విశాలాంధ్ర-పర్చూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రజలు భాగస్వామ్యులు కావాలని బాపట్ల డిప్యూటీ కలెక్టర్, పర్చూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యావరణపై అవగాహన కు ప్లకార్డులు చేపట్టి ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక బొమ్మల సెంటర్‌లో ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పరిశభ్రత, ప్రజారోగ్యం, స్వయం ఉపాధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఘన, ద్రవ చెత్త నిర్వహణలో నైపుణ్యాభివృద్ధిని సాధించాలని తెలిపారు. తహశీల్దార్ పి.బ్రహ్మయ్య, ఏపిఎం రామకృష్ణ, మండల విద్యాధికారులు శివకోటేశ్వరరావు, వెంకటరామయ్య, హౌసింగ్ ఏఈ రామకృష్ణ, ఇన్‌చార్జి డిప్యూటి ఎంపిడిఓ ముత్యాల శ్రీనివాసరావు, ఏఎస్సై సురేష్‌రెడ్డి, సిడిపిఓ జి.సుభద్ర, విఆర్ఓ యార్లగడ్డ శ్రీనివాసరావు, మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ షేక్ షంషుద్దీన్, రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్, రోటరీ ఏజీ శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అడపాల కృష్ణ ఉన్నారు.

ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ

విశాలాంధ్ర - రేపల్లె : శ్రీ ఏబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రేపల్లె రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమం విద్యార్థుల అధ్యాపకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ టి.సి.రవిచంద్రకుమార్ అధ్యక్షత వహించి విద్యార్థులతో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు.ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ నరసయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని విద్యార్థులను కోరారు.తదుపరి స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కో -ఆర్డినేటర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎమ్ దాసు మాట్లాడుతూ చెత్తను వేరు చేసి సక్రమంగా పారవేయడం, నీటి వనరుల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి స్వచ్ఛతను జీవిత విధానంగా అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన వాతావరణంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎన్‌సిసి ఆఫీసర్ కె.బాలగురవయ్య, అభిప్రాయపడ్డారు. స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలమని,స్వచ్ఛ ఆంధ్రే స్వర్ణ ఆంధ్రకు మార్గమని ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ ఐ.కేశవరావు స్పష్టం చేశారు.

గ్రామసిరి ఆధ్వర్యంలో స్టేక్ హోల్డర్ వర్క్‌షాప్

విశాలాంధ్ర - చీరాల : ఐటీసీ బంగారు భవిష్యత్తు కార్యక్రమం వారి సహకారంతో గ్రామ సిరి ఆధ్వర్యంలో చీరాల పట్టణంలో స్టేక్ హోల్డర్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామసిరి మేనేజర్ ఆర్.వీ.ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ, గ్రామసిరి సంస్థ ఐటీసీ ఎంఎస్‌కే సహకారంతో చేపడుతున్న వివిధ రైతు సంక్షేమ కార్యక్రమాలు, క్లైమేట్ స్మార్ట్ అగ్రికల్చర్ విధానాల గురించి వివరించారు. రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయం చేయాల్సిన అవసరాన్ని ఆయన సూచించారు. హార్టికల్చర్ ఆఫీసర్ పి. అలేఖ్య మాట్లాడుతూ, మల్లె తోటల సాగులో ఎదుర వుతున్న తెగుళ్ళు, వాటి నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పండ్ల తోటల అభివృద్ధికి హార్టికల్చర్ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, వాటి ద్వారా రైతులకు కలిగే లాభాలను వివరించారు.ఇక్రా ఏఈఓ మున్నంగి జస్వంత్ మాట్లాడుతూ, రైతులు ముందుగా ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ పథకం, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ పరికరాలు, స్ప్రింక్లర్లు వంటి సదుపాయాలకు అర్హత పొందాలంటే ఈ-క్రాప్ బుకింగ్ అవసరమని తెలిపారు. ప్రభుత్వం ద్వారా వ్యవసాయ పనిముట్లు, స్ప్రింక్లర్లు 90 శాతం సబ్సిడీతో పొందవచ్చని అన్నారు. ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ జై కుమార్ మాట్లాడుతూ, నీటి గుంటలను ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ పథకం ద్వారా నిర్మించుకోవడం వల్ల రైతులు వ్యవసాయంలో నీటి సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. అలాగే పండ్ల తోటలను 100 శాతం సబ్సిడీతో, మూడు సంవత్సరాల మెయింటెనెన్స్ ఖర్చులతో అమలు చేస్తున్నామని చెప్పారు. వేసవికాల ంలో పచ్చిరొట్ట ఎరువులను భూమిలో కలపాలని, ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే ఘనజీవా మృతం, ద్రవ జీవామృతం, కషాయాలు, చాప బెల్లం ద్రావణం వంటివి వాడడం ద్వారా ఆరోగ్యక రమైన ఆహారాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల, వేటపాలెం మండలాలకు చెందిన రైతులు, గ్రామసిరి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలి

- ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని

విశాలాంధ్ర-చెరుకుపల్లి : గ్రామపంచాయతీలు ఆదాయ వనరులను అధికంగా సమకూర్చుకునే దిశగా ప్రయత్నం చేయాలని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు. శనివారం గ్రామపంచాయతీలలో సొంత ఆదాయ వనరుల పెంపు లక్ష్యంగా స్వామిత్వ పథకం వినియోగంపై ఒకరోజు అవగాహన శిక్షణా కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, డిప్యూటీ ఎంపీడీవో కేజిఎ శ్రీనివాసన్, డిప్యూటీ ఎంపీడీవో (జిఎస్‌డబ్ల్యూఎస్) ఎం అబ్దుల్ రెహమాన్ వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ట్రైనర్లు గోపాలకృష్ణ, ఏసన్న, భరత్, రమేష్ మరియు నరేష్ పాల్గొని స్వామి పథకం ద్వారా ఆస్తుల సర్వే, డిజిటల్ రికార్డుల నిర్వహణ, గ్రామపంచాయతీల ఆదాయ వృద్ధి మార్గాలపై సవివరంగా వివరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వే అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కళాశాల శాస్త్రవేత్తలతో పంటలను పరిశీలన

విశాలాంధ్ర - చీరాల రూరల్: బాపట్ల వ్యవసాయ కళాశాల వారి దత్తత గ్రామం కావూరివారిపాలెం పంచాయతీలోని నక్కలవారిపాలెంలో వరి పంట పొలాలను పరిశీలించిన కళాశాల శాస్త్రవేత్తలు, చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి. ఈ సందర్భంగా కళాశాల వారు వరి పంటలో వచ్చు తెగుళ్ళ, పురుగు నివారణ గురించి రైతులను అడిగి వివరాల తెలుసుకొని పంటను పరిశీలించి, రైతులకు ఏ విధమైన మందులు వాడాలో తెలిపారు ఈ సందర్భంగా రమణారెడ్డికి మాట్లాడుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పంట పొలాలకు ఎన్నో విధాలయిన సబ్సిడీలను అందించి ఇన్సూరెన్స్‌లు అందించి రైతన్నను ఆదుకున్న ఘనత ఒక జగన్మోహన్ రెడ్డి గారికి దక్కిందని, అలానే అప్పటి శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబులు చీరాలలోని రైతన్నల పొలాలకు నీటి సమస్యలను జగన్మోహన్ రెడ్డి తో చర్చించి సమస్యను పరిష్కరించడం జరిగిందని అలానే చీరాల నియోజకవర్గంలో ఉన్న మరమ్మతులకు గురి అయ్యిన్న పలు ఎత్తిపోతల పథకాలను కూడా మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి వారి నిధులు మంజూరు చేసి ఎత్తిపోతల పథకాలు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త హరిత, పూర్వపు లలితా, విజయ్ కుమార్,విజయ ప్రకాష్ రైతులు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో వీధి కుక్కలకు సంతాన నిరోధక టీకాలు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలో ఇటీవల వీధి కుక్కలు కరిసి 8 మంది విద్యార్థులు, పౌరులు తీవ్రంగా గాయపడిన సంఘటన దృష్ట్యా త్వరలో పట్టణంలో కుక్కలన్నిటికీ వ్యాక్సినేషన్ ఆపరేషన్ కార్యక్రమం చేపడుతున్నట్లు రేపల్లె పురపాలక సంఘ కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి ఈ విషయం తీసుకుని వెళ్ళగా వెంటనే మంత్రి స్పందించి పట్టణంలో ఉన్నటువంటి వీధి కుక్కలు అన్నింటికీ వ్యాక్సినేషన్, ఆపరేషన్స్ చేయవలసిందిగా తగు ఆదేశాలు ఇచ్చారని కమిషనర్ తెలిపారు. త్వరలో కుక్కలు అన్నిటికీ వ్యాక్సినేషన్ ఆపరేషన్ పట్నంలో చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

విశాలాంధ్ర- కొల్లూరు: ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు కథనం మేరకు కొల్లూరు మండల పరిధిలోని క్రాప గ్రామానికి చెందిన గొరికపూడి రవి కుమార్ (27) తన గ్రామం నుంచి ఈనెల 16న తెనాలి మెయిన్ రోడ్డు వైపు తన ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. క్రాప గ్రామానికే చెందిన యేమినేని నాగమల్లేశ్వరరావు (51) ఎదురుగా తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఇరువురు ఎదురెదురుగా ఢీకొన్నారు. ప్రమాదంలో నాగమల్లేశ్వరరావు సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు.

పర్యావరణహిత ఉత్పత్తులు ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర - జె.పంగులూరు: మండలంలోని బూదవాడ గ్రామములోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పర్యావరణంలో అవకాశాలుపై స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ ఎం అనంతరాజు మాట్లాడుతూ పర్యావరణహిత ఉత్పత్తులను ఉపయోగించాలని వాతావరణ అనుకూల వ్యవసాయ విధానాలను అవలంబించాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి, మండల తహసిల్దార్ పి.సింగారావు, డిప్యూటీ ఎంపీడీఓ పి.శ్రీనివాసు లరెడ్డి, మెడికల్ ఆఫీసర్ బాల రాజేశ్వరి,ఏపీఎం వెలుగు కోటేశ్వరరావు, ఏపీఓ కె.సంతోషం, గ్రామ నాయకులు శ్రీనివాసరెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బందితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం మంచిది

విశాలాంధ్ర-సంతమాగులూరు : భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడకం మంచిదని మార్టూరు ఆత్మ అధికారి కోట రామిరెడ్డి తెలిపారు. శనివారం ఆత్మ(వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ప్రకాశం జిల్లా వారి సౌజన్యంతో సంతమాగులురు వ్యవసాయ శాఖ వారి సహకారంతో మొక్కజొన్న పంటలో రైతులు"భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు అందించే విధానంపై "ప్రదర్శనక్షేత్రం నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి షేక్ సైదా మాట్లాడుతూ ఆఖరి దుక్కిలో జింక్ సల్ఫేట్ ను వేసుకుని కలియ దున్నడం వలన జింక్ లోపాలు రాకుండా అరికట్టవచ్చున్నారు. అలాగే అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడాలని, పరిమితికి మించి ఎరువులు వాడితే దిగుబడి తగ్గుతోందన్నారు. అలాగే చౌడు భూములకు తప్పనిసరిగా జిప్సం వేసుకోవాలని తెలియజేశారు. నేలలో భాస్వరం నిల్వలు పరిమితికి మించి ఉన్నాయని అందువలన భాస్వరం ఎరువును కరిగించే మొక్కకు అవసరమైన రూపంలో అందించే పాస్ఫోబాక్టీరియా అనే జీవన ఎరువులును వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సహాయకులు శేషానంద రెడ్డి, రామాంజనేయులు, హరి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా బోధన చేయాలి

విశాలాంధ్ర-యద్దనపూడి: ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా బోధన చేయాలని ఎంఈఓ సిహెచ్ గోపి అన్నారు. యద్దనపూడిలో జరిగిన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 10తరగతి విద్యార్థులకు జరుగుతున్న 100 రోజుల ప్లాన్ కార్యక్రమం మరియు ప్రాథమిక పాఠశాలల వారికి జరుగుతున్న, 75 రోజుల ప్లాను కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యంగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు.కాంప్లెక్స్ చైర్మన్ యం. దేవేంద్రరావు మాట్లాడుతూ ప్రతిపాఠశాలలో విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలు తప్పనిసరిగా సాధించేలా కృషి చేయాలన్నారు.10వ తరగతి విద్యార్థులు అందరూ మంచి మార్కులలో ఉత్తీర్ణుల య్యేలా బోధన కొనసాగాలన్నారు. విద్యార్థులు ప్రతి రోజూ తప్పనిసరిగా పాఠశాలలకు హాజరయ్యేలా ఎప్పటికప్పుడు తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

సొంత ఆదాయ వనరులను పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-పర్చూరు : గ్రామపంచాయతీ కార్యాల యాల ద్వారా ఆదాయాలను పెంపొందించుకోవాలని జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో అబ్దుల్ ఖాదర్ జిలాని తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, వీఆర్వోలు, కార్యదర్శులకు, డిఏలు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ స్వామిత్వ సర్వే గ్రామాల్లో నిర్వహించాలని, వాటిపై అవగాహనకు శిక్షణ ఇచ్చారు. డిప్యూటీ ఎంపీడీవో ముత్యాల శ్రీనివాసరావు, రెవెన్యూ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జడ్పీహెచ్‌ఎస్‌లో క్లస్టర్ కాంప్లెక్స్ టీచర్స్ సమావేశం

విశాలాంధ్ర- పిట్టవాని పాలెం : మండలంలోని చందోలు ఎన్‌బి జడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఈవో రాజారత్నం ముఖ్యఅతిథిగా హాజరై ఎఫ్ఎల్ఎన్ 75 యాక్షన్ ప్లాన్‌ను పాఠశాల స్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి చదవటం రాయటం లెక్కలు వేయటంలో కనీస నైపుణ్యాలు సాధిం చేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుల్లెమ్మ, సీఆర్పీ ముసలయ్య, పాల్గొన్నారు.

తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్రంలో ఉన్న 500 జనాభా గల గిరిజన తండాలను, ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలని సీపీఐ అనుబంధ ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ కార్యాలయంలో శనివారం మీడి యాతో మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని ప్రధానం మాచర్ల వినుకొండ పెదకూరపాడు నియోజకవర్గాల్లోని పలు మండలల్లో 500 వందల పైచిలుకు జనాభా ఉన్నారని, అటువంటి మండలాలను పంచాయ తీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గిరిజన తండాలు అభివృద్ధి చెందడం లేదన్నారు.ప్రధాన గ్రామాలకు శివారుగా ఉన్న తండాలు దూరంగా అటవీ ప్రాంతంలో ఉండుటచేత విద్యకు, వైద్యానికి రవాణాకు రోడ్డు సౌకర్యాలు లేక త్రాగునీటి వసతి లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఓట్లు వేయించుకోని శివారు తండాలను పాలకులు గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా 500 జనాభా పైచిలుకు గల తండాలను వెంటనే సర్వే జరిపించి పంచాయతీలుగా గుర్తించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ విషయమై తగు న్యాయం జరిగే వరకూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బి.రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర దినోత్సవం

విశాలాంధ్ర-కారంపూడి: మూడో శనివారం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ్ ఆంధ్ర దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నెల ప్రత్యేక అంశమైన పర్యావరణంలో అవకాశాలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో చెత్తను సక్రమంగా సేకరించి తడి, పొడి చెత్తను వేరు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, స్వచ్ఛభారత్ ఎంసీఓ సుబ్బారావు, హౌసింగ్ ఏఈ బాబురావు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

స్వచ్ఛ వినుకొండ లక్ష్యంగా ముందుకు సాగుదాం

చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర - వినుకొండ : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించుకోవచ్చని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ. స్వర్ణాంధ్రలో భాగంగా వినుకొండ పరిసరాలను పరిశుభ్రం చేయించి స్వచ్ఛ వినుకొండకు తీర్చిదిద్దుటమే లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత అంటే ప్రభుత్వం లేదా పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత అనే ఆలోచనను పక్కనపెట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారనే భావన పెంపొందించుకోవాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్రకు బాటలు వేస్తున్నారని, ప్రజలందరూ సహకరించి ఆరోగ్య ఆంధ్రను సాధించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వ అసమర్థత పాలనతో రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల టన్నుల చెత్త పేరుకు పోయిందని, చెత్త పన్ను వసూలు చేసి చెత్తను తొలగించకుండా చెత్త ప్రభు త్వంగా చరిత్రకెక్కిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రాష్ట్రంలో పేరుకు పోయిన లక్షల టన్నుల చెత్తను తొలగిస్తూ ఇప్పటికీ 90 శాతం పూర్తి చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11.75 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి అక్క చెల్లెమ్మల ఆత్మగౌరవాన్ని పరిరక్షించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిారు. నాడు జగన్మోహన్ రెడ్డి పచ్చని చెట్లను నరికే సంస్కృతి తెస్తే నేడు చంద్రబాబు పర్యావరణాన్ని కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మొక్కలను నాటేందుకు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను ఒక ఉద్యమ స్ఫూర్తిగా తీసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా మన పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. చెత్త సేకరణ వాహనాన్ని ఆయన ప్రారంభిం చారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి..

ఈనెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించుకుందామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చిన్నారులను పోలియో కేంద్రాల వద్దకు తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సైబర్ నేరాన్ని ఛేదించిన ఎస్సై

మార్కెట్ యార్డ్ చైర్మన్ చొరవతో బాధితునికి నగదు అప్పగింత

విశాలాంధ్ర - వినుకొండ : సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి బాధితుడు పోగొట్టుకున్న నగదును కేవలం 10 రోజుల్లోనే రికవరీ చేసిన అయినవోలు ఎస్సై కృష్ణారావు సమర్థతను చాటుకున్నారు. నూజెండ్ల మండలం దాట్లవారిపాలెం గ్రామానికి చెందిన ఓగిపోయిన గోపి అనే వ్యక్తి గేదెల కొనుగోలు నిమిత్తం ఒక ప్రైవేట్ బ్యాంకులో లోన్ తీసుకోగా, ఆ మొత్తం అతని ఖాతాలో జమ అయింది. అయితే, నగదు తీసు కోవడానికి బ్యాంకుకు వెళ్లిన గోపికి, తన అకౌంట్‌లో డబ్బులు లేవని, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు యూపీఐ ద్వారా ఆ సొమ్మును కాజేసినట్లు తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. బాధితుడు ఈ విషయాన్ని వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి బాధితుడిని వెంటబెట్టుకొని అయినవోలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఆయన సానుకూ లంగా స్పందించి, ఈ సైబర్ నేరాన్ని సవాలుగా తీసుకున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు చేపట్టిన ఎస్సై, కేవలం పది రోజుల్లోనే నేరాన్ని ఛేదించి బాధితుడి నగదును రికవరీ చేశారు. శనివారం పోలీసు స్టేషన్‌లో బాధితుడు గోపికి ఆ నగదును అందజేశారు. సకాలంలో స్పందించి తనకు న్యాయం చేసిన ఎస్సైకి, సహకరించిన మార్కెట్ యార్డ్ చైర్మన్‌కు బాధితుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు లేదా ఓటీపీలు ఎవరికీ షేర్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి, నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెనగంఢ్ల యోగేశ్వరరావు , తలార్లపల్లి తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిపూడి యేసురత్నం పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీల స్వంత ఆదాయ వనరుల పెంపుదలకు శిక్షణ

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయితీలో స్వంత ఆదాయ వనరుల పెంపుదించుకునే విధానాలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిప్యూటీ ఎంపీడీవో కుమారస్వామి పాల్గొని మాట్లాడుతూ స్వామితవ్వ సాంకేతిక పరిజ్ఞానం డ్రోన్ మ్యాపింగ్ ఆస్తుల గుర్తింపు పన్నుల విధానాలు వంటి ఆదునిక పద్ధతుల ద్వారా గ్రామ పంచాయితీల ఆర్థిక స్థితిని బలోపేతం చేయోచ్చని ఆయన తెలిపారు.

క్రీడల్లో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-ఈపూరు: విద్యార్థి జీవితంలో చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలు కేవలం పతకాలు గెలవడానికి మాత్రమే కాకుండా జీవితంలో క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తాయని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో బీపీఈడి ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న ఏ. కార్తికేయ ఈనెల 18, 19 తేదీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టర్ ఎల్.బి. ఇండోర్ స్టేడియంలో, చలపతి ఇంజనీరింగ్ కాలేజ్ (లాం) ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ పోటలలో ప్రతిభ కనబర్చి విజయం సాధించాడు. కార్తికేయ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పురుషుల బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికయ్యాడు. 2026 జనవరి 3 నుండి 6వ తేదీ వరకు కేఎల్ యూనివర్సిటీ, వడ్డేశ్వరంలో జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు శనివారం తెలిపారు .విజయానికి గుర్తింపుగా ఎంపికైన విద్యార్థి ఏ.కార్తికేయను కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, సిహెచ్. అరవింద్, ఎం.దాసు, ఏ.సాయి ప్రసాద్ తదితరులు అభినందించారు.

డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్ బాధ్యతలు

విశాలాంధ్ర-దుర్గి: మండల డిప్యూటీ ఎంపీడీవో (జీఎస్ డబ్ల్యూఎస్)గా టివివి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన ప్రసాద్ పదోన్నతిపై దుర్గి డిప్యూటీ ఎంపీడీవోగా నియమితులయ్యారు. ప్రభుత్వం ఇటీవలే గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల పర్యవేక్షణ కోసం పంచాయతీ అధికారులు, కార్యదర్శులను పదోన్న తులపై డిప్యూటీ ఎంపీడీవోలుగా నియామకం చేపట్టిన సంగతి తెలిసిందే.

పంచాయతీ కార్యాలయ అటెండరు మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి : పంచాయతీ కార్యాలయం అటెండరు భీమవరపు వెంకటేశ్వర్లు మృతి చెందారు. దీంతో చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య శనివారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. వైసీపీ శ్రేణులు షేక్ ఖాదర్ బాషా, షేక్ ఘున్ను బుడే పాల్గొన్నారు.

శానిటరీ ఇన్స్‌పెక్టర్ మృతిపై సీపీఐ సంతాపం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కార్మికుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో ప్రయత్నించే వ్యక్తి శానిటరీ ఇన్సపెక్టర్ రమణారావు అని సీపీఐ నాయకులు కొనియాడారు. ఈ నెల 18న మృతి చెందిన ఆయన భౌతిక కాయాన్ని పార్టీ నాయకులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చిలకలూరిపేట నాయకులు శనివారం సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. పూలమాలలు వేసి ఆయనతో ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యల పట్ల వేగంగా స్పందించేవారని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, సీపీఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు,చెరుకుపల్లి సృజన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చెంచయ్య,అంజయ్య తదితరులు ఉన్నారు.

పంచాయతీల్లో ఆదాయం పెంపుపై శిక్షణ

విశాలాంధ్ర - దాచేపల్లి : గ్రామ పంచాయతీలకు ఆదా యం పెంపుదల ఎలా అంశంపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపీడీఓ ఉల్లంగుల వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీఓలు గీతా లలితకుమారి, భీమవరపు సాంబిరెడ్డి, వ్యవసాయాధికారి కంచర్ల వెంకటేష్, ఎంఈటీ అమరేశ్వరరావు తదితరులు మాట్లాడారు. అదేవిధంగా కుటుంబ సర్వేపై కూడా అవగాహన కల్పించారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రదర్శన, ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రెండు చుక్కలే నిండు జీవితానికి భరోసా

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రమైన పెద్దకూర పాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పోలియో నిర్మూలనకై దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఖర్చు పెట్టి అవగాహన కల్పిస్తున్నాయని. డాక్టర్ విద్య వెలుగొండ రెడ్డి ఆదిత్య అన్నారు. ఆదివారం మండలంలో పల్స్ పోలియో సెంటర్లో ఏర్పాటు చేశారని అయిదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. శనివారం ప్రాథమిక, జడ్పీ పాఠశాల పుర వీధుల్లో అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలుఆశా కార్యకర్తలు పరిశుద్ధ స్వప్న, సుఫియా, విజయలక్ష్మి, ఖైరున్, నజీరున్, త్రివేణి, అనూష పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-పెదకూరపాడు: బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగం గా మండల కేంద్రమైన పెదకూరపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాలల సంరక్షణ కమిటీలను బలోపేతం చేసే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అలా చేస్తే అలాంటి వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇమామ్బీ, మహిళా సంరక్షణ కార్యదర్శిలు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బీసీ సెల్ నాయకులు మృతి

విశాలాంధ్ర- పెదకూరపాడు: మండల పరిధిలోని 75తాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రావులపాటి అనిల్ (38) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లు స్థానిక నాయకులు తెలిపారు. జిల్లా టిడిపి కార్యదర్శి అత్తిమల రమేష్ మండల టిడిపి అధ్యక్షులు వేటూరి బ్రహ్మయ్య స్థానిక నాయకులు కల్వ సుందరా మిరెడ్డి జోన్నవరపు రామకోటిరెడ్డి కొల్లి వెంకటరెడ్డి జంగాల ప్రసాద్ ఎన్నో శ్రీనివాసరెడ్డి గంట నాగేశ్వరరావు కూటమి నేతలు పాల్గొనిభౌతికని సందర్శించి నివాళులర్పించారు.

కోటనెమలిపురిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-రాజుపాలెం: కోటనెమలిపురిలో ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర మరియు మన పరిశుభ్రత-మన ఆరోగ్యం కార్యక్రమాలని నిర్వహించారు. స్వయంగా ఆయుర్వేద ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను నాటారు. పచ్చదనం-పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య,రాణి, అలేఖ్య,సాంబయ్య,అచ్చమ్మ, ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - వినుకొండ : మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పర్యావరణ రంగంలో అవకాశాలు థీమ్‌తో శ్రీ ఆదిత్య స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నివాసాల ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాలను వనరులుగా ఉపయోగిస్తూ స్వయం ఉపాధి వాణిజ్య అవకాశాల పెంపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఉషోదయ సోలార్ అండ్ అగ్రి వారి సహకారంతో విద్యార్థులకు సోలార్ విద్యుత్ గురించి ఫీల్డ్ విజిట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సోలార్ ప్యానెల్స్ సూర్యరశ్మి నుండి ఉచిత, పునరుత్పాదక విద్యుత్‌ను ఉత్పత్తి చేసి, నెలవారీ కరెంట్ బిల్లులను తగ్గించడంలో 70-80 శాతం వరకు ఆదా అవుతాయన్నారు. ఇవి కాలుష్య రహితమైనవి, తక్కువ నిర్వహణ ఖర్చుతో కూడుకున్నవని అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ. సోలార్ స్వచ్ఛమైన శక్తి వనరు దీని వల్ల బొగ్గు, గ్యాస్ వంటి ఇందనాల అవసరం ఉండదని, ఫలితంగా గాలి కాలుష్యం మరియు గ్రీన్ హౌస్ వాయువుల విడుదల తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షకీలా దస్తగిరి మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణ కోసం మన వంతు బాధ్యతగా పర్యావరణాన్ని హాని చేయకుండా కాలుష్యాన్ని నివారించడం కోసం మొక్కలను నాటడం, తడి చెత్త పొడి చెత్త వెరుచేయడం,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బదులు క్లాత్ మరియు జూట్ బ్యాగ్స్ వాడటం, తడి చెత్తతో హోమ్ కంపోస్ట్ తయారు చేయడం వంటివి అలవాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పర్యావరణానికి మేలు చేసే వాటిని ఆవిష్కరిస్తూ,వాటి సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేయాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ సీనియర్ న్యాయవాది, ప్రజా నాయకులు పి.సైదారావు ,మాజీ కౌన్సిలర్ వాసిరెడ్డి హనుమంతరావు, ఉషోదయ సోలార్ అండ్ అగ్రి సంస్థ వారు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ,32 వార్డ్ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ పాఠశాలకు టీవీ అందజేత

విశాలాంధ్ర- మాచవరం: మండలంలోని మొర్జంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ కు స్నేహ హస్తాలు ఫౌండేషన్ సభ్యులు శనివారం ఆండ్రాయిడ్ టీవీని అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ స్నేహ హస్తాలు సమస్త వారు చెప్పిన విధంగా నెల రోజుల్లో పాఠశాలకు టీవీని అందజేసినందుకు వారిని అభినందించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ స్నేహ హస్తాలు ఫౌండేషన్ వారికి ఎంతో రుణపడి ఉన్నామని పరిచయాలు వెలకట్టలేని కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - నరసరావుపేట : నేస్తం" ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని ఎస్ ఎస్ ఎన్ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి ఎల్‌వి ప్రసాద్ నేత్రాలయం (ధూళిపాల) వైద్యులు ఉచితంగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని, అవసరమైన వారికి మందులను, ఆపరేషన్లను ఉచితంగా నిర్వహిస్తారని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

నేడు సీపీఐ ఏరియా కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర- మాచర్ల : ఈ నెల 21న స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏరియా కౌన్సిల్ సమావేశం జరగనున్నట్టు ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సెక్రటరీ మారుతి వరప్రసాదరావు హాజరవుతారన్నారు. పార్టీ (సీపీఐ) ఆవిర్భవించి ఈ నెల 26కు 100 సంవత్సరాలు పూర్తి కానున్నాయన్నారు. సమావేశంలో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వాల నమోదు, నిధి సేకరణ వంటి అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కాలంలో సమావేశానికి ఏరియా పరిధిలోని అన్ని మండలాల శాఖ కార్యదర్శిలు కార్మికులు హాజరు కావాలని ఆయన కోరారు.

పారదర్శకంగా సర్వేలు చేపట్టాలి

విశాలాంధ్ర-దుర్గి: సర్వేలు తప్పులతడకగా కాకుండా పారదర్శకంగా చేపట్టాలని సర్వే సిబ్బందికీ ఎంపీడీవో పి.సుగుణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్వామిత్వ,ఓఎస్ఆర్ సర్వేలపై ఒక్క రోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాచర్ల నియోజకవర్గ పీ4 కార్యక్రమం (సీవిఏపీ యూనిట్) కోఆర్డినేటర్ యం సాంబశివరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ట్రైనర్ శేషగిరిరావు స్వామిత్వ, ఒఎస్ఆర్ సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజనీరింగ్, సర్వే అసిస్టెంట్లు,వీఆర్వోలకు శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తమ రాజు,ఏఓ శివప్రసాద్, జీఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్బీఐ ఆధ్వర్యంలో అన్నదాత మహోత్సవాలు

విశాలాంధ్ర - దాచేపల్లి : దేశ వ్యాప్తంగా ఎస్బీఐ ఆధ్వర్యంలో అన్నదాత మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ నెల 8న ప్రారంభమైన ఈ కార్యక్రమాలు 23తో ముగియనున్నాయి. దీనిలో భాగంగానే ఎస్బీఐ నడికూడి శాఖ నేతృత్వంలో శుక్రవారం రాత్రి సారంగపల్లి అగ్రహారం గ్రామంలో రైతులకు బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించారు. ఎస్బీఐ అమరావతి సర్కిల్ అగ్రికల్చర్ బిజినెస్ యూనిట్ డిప్యూటీ జనరల్ మేనేజరు మాణిక్యాంబ, నరసరావుపేట రీజనల్ మేనేజరు రవికుమార్, నరసరావుపేట చీఫ్ మేనేజరు పాల్, నడికూడి చీఫ్ మేనేజరు పుష్పరాజు, తుమ్మల చెరువు, రెంటచింతల మేనేజర్లు స్వామి, రాజుతో పాటు కిరణ్, ఝళినీకాంత్ తదితరులు మాట్లాడారు. వివిధ వ్యవసాయ రుణాలకు సంబంధించిన రుణాల గురించి రైతులకు మంచి అవగాహన కల్పించారు. అనంతరం 14 మంది రైతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రాష్ట్ర అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, ఏఐఎం పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొండవీటి కొండలరావు, స్థానిక నేతలు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాతలను ఆకట్టుకున్నాయి.

జేడ్పీ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: జిల్లా పరిషత్ ఆదర్శ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు కేక్ కట్ చేసి విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ సమాజం అయితే ప్రేమ , శాంతి నిలయం అవుతుందో ఆ సమాజం అభివృద్ధి చెందుతుదని, అందుకే మనం ఏసుక్రీస్తు వారు మనకు అందించిన ప్రేమ,శాంతి,దయ, కరుణ, సహనం వంటివాటిని అనుసరిస్తూ కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు రాధాకృష్ణ, సాంబశివరావు, సుధాకర్, న్యామతుల్లా, అనిత, కవితలతో పాటు స్థానిక సిబ్బంది తల్లి దండ్రులు పాల్గొన్నారు.

రైతు శాస్త్రవేత్తల సమ్మేళనం

విశాలాంధ్ర-యడ్లపాడు: నరసరావుపేట ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ నేతృత్వంలో శనివారం జగ్గాపురంలోని పోపూరి వారి కళ్యాణ మండపంలో రైతు సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రావేప్ విద్యార్థినిలు తమ పరిశోధనలను ప్రదర్శించారు. వ్యవసాయ రంగాన్ని అనుబంధ రంగాలతో జోడించి వాణిజ్యపరంగా ముందుకు పోతే లాభసాటిగా వుంటుందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ జి శివ నారాయణ వివరించారు. సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ హరిప్రసాద్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతీయ లాం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా క్షేత్రం సహ సంచాలకులు డాక్టర్ ఎన్విఎస్ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి శ్రీలత,డాక్టర్ ఉష, ఉద్యానవన శాఖ మాజీ డైరెక్టర్ పోపూరి శివరామకృష్ణ, గ్రామస్తులు ముద్దన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతలో బద్ధకం వద్దు: నాయక్

విశాలాంధ్ర - నరసరావుపేట : వసతి గృహ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో బద్ధకాన్ని విడనాడాలని రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కార్యదర్శి ఎం.ఎం నాయక్ కోరారు. స్థానిక పెద్ద తురకపాలెం గిరిజన సంక్షేమ వసతి గృహంలో శనివారం నిర్వహించిన పాఠశాల ముస్తాబు ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ వసతి గృహాల సొసైటీ కార్యదర్శి గౌతమి, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా లతో కలిసి ఎం.ఎం నాయక్ పాల్గొన్నారు.సమావేశంలో ఎం. ఎం నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో వ్యక్తిగత పరిశుభ్రత సైతం అంతే ముఖ్యమన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమం అవసరం రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా నిర్వహిస్తోందన్నారు. పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు మీద శ్రద్ధ పెట్టగలమని గిరిజన సంక్షేమ వసతి గృహాల సొసైటీ కార్యదర్శి గౌతమి అన్నారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ వసతి గృహంలో నేర్చుకున్న మంచి అలవాట్లు జీవితాంతం కొనసాగాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులందరిలో వ్యక్తిగత పరిశుభ్రతను ప్రోత్సహిస్తూ, పర్యవేక్షించేందుకు ఐదు మంది లీడర్లను ఎంపిక చేయడం జరిగిందని, భవిష్యత్తులో లీడర్ల అవసరం లేని విధంగా విద్యార్థినులు పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థినులతో వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించి, అద్దాలను బహుకరించారు.

శాంతి కాలనీలో అన్నదానం

విశాలాంధ్ర-పెదకూరపాడు: ప్రతి ఒక్కరు రోజంతా శ్రమించేది అన్నం కోసమేనని, అన్నదానం చేసిన కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఉంటాయని జన చైతన్య సమితి(జెసిఎస్) స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడుకు చెందిన బోరుగడ్డ కళ్యాణి ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో భోజనం మిగిలినట్లు పమిడిపల్లి శ్రీనివాసరావు జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ టీమ్‌కు తెలిపారు. మిగిలిన భోజనాన్ని సేకరించి మండలంలోని 75 తాళ్లురు శాంతి కాలనీలో జెసిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఆహార వృధా చేయవద్దని మిగిలి ఉంటే సమాచారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ సంస్థ ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు,దాసరి విజయ్ బెన్నిబాబు,కాలనీ పెద్దలు కిన్నెర అంజయ్య, గంధం వీర్లంక తదితరులు ఉన్నారు.

కమనీయం.. శ్రీనివాసుని కళ్యాణం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: తితిదే వారిచే ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం జరిగిన దేవదేవుని కళ్యాణం నభూతో నభవిష్యత్ అన్న సంధాన జరిగింది. గోవిందా.. గోవిందా.. అంటూ భక్తుల గోవిందనామ స్మరణతో పిడుగురాళ్ల పట్టణం తిరుమల శోభను సంతరించుకుంది. తిరుమల నుంచి ఉత్సవ విగ్రహాలు, పండితులు, అన్నమయ్య కీర్తనల గాయకులు తరలివచ్చారు. భారీ వేదిక పై తిరుమల ఆలయ అకృతులతో కల్యాణ వేదిక సిద్ధం చేశారు. వేద పండితుల మంత్రోచ్చరణలమధ్య ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, సతీమణి నాగమణి పీటలపై ఆశీనులై తిరుమలేశుని కల్యాణాన్ని కనులవిందుగా జరిపించారు. నియోజకవర్గంలో పలు గ్రామాలు, పట్టణాలు నుంచి వేలాదిగా భక్తులు స్వామి వారి కల్యాణాన్ని చూసేందుకు తరలివచ్చారు. పోలీసులు, పార్టీ నాయకులు, వాలంటీర్లు సేవలందించారు. వేడుకలకు నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, తితిదే బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, నన్నూరి నర్సిరెడ్డి, కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్పీ బి కృష్ణారావు, డిఆర్ఓ మురళి, ఆర్డిఓ మురళీకృష్ణ, డిఎస్పీ జగదీష్ తోపాటు పలువురు జిల్లా, డివిజన్ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కళ్యాణ వేడుకలు సందర్భంగా పిడుగురాళ్ల ప్రధాన వీధులు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా వెలుగొందాయి.

ఏఐవైఎఫ్ నాయకుడు సుభానికి ఘన సన్మానం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ డెమొక్రటిక్ యూత్ ఆధ్వర్యంలో రష్యాలో జరిగిన అంతర్జాతీయ సమావేశాలకు భారతదేశ ప్రతినిధిగా హాజరై తిరిగి వచ్చిన ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీపీఐ నాయకులు షేక్ సుభానిని చిలకలూరిపేటలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఓల్డ్ గన్ని యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ, భారతదేశం మొత్తం మీద సీపీఐ తరపున కేవలం ఇద్దరికే రష్యా సమావేశాలకు వెళ్లే అవకాశం దక్కిందని, అందులో మన రాష్ట్రం నుండి, ముఖ్యంగా చిలకలూరిపేట ప్రాంతానికి చెందిన సుభాని ఎంపిక కావడం గర్వకారణమని కొనియాడారు. చిన్న వయసులోనే భారత యువత గళాన్ని వినిపించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.సుభానిని శాలువాతో సత్క రించి, జ్ఞాపికను అందజేసిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఓల్డ్ గన్ని యూత్ అధ్యక్షుడు షేక్ నాసర్వలి పాల్గొని అభినందనలు తెలియజేశారు.